01ATP21F_01ATP21F.qxd 21-02-2024 PM 11:20 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 22 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

26 నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

- అనంతపురంలో భారీ బహిరంగ సభ
- 50వేలకు మించి జన సమీకరణ
- ఆ నాలుగు పార్టీలు ఒక్కటే.. !
- సిడబ్ల్యూసి మెంబర్ ఎన్.రఘువీరారెడ్డి వెల్లడి

విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఈనెల 26 నుంచి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నాం. ఇందులో భాగంగా అనంతపురంలోని కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, 50వేలకుపైగా జన సమీకరణ చేస్తున్నామని సిడబ్ల్యూసి సభ్యులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏపి కాంగ్రెస్ ఛీఫ్ శర్మిలారెడ్డి, ఇతర ముఖ్య కాంగ్రెస్ నేతలు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం అనంతపురం నగరంలోని కొత్తూరు జూనియర్ కళాశాల ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచనతో మాజీ మంత్రి రఘువీరా రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రస్తుం ఉన్న స్థితి నుంచి అత్యున్నతి స్థితికి తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 26న జరిగే భారీ బహిరంగ సభలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏం చేయబోతోంది, ప్రజలకు అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది అన్నది సభలో తెలియజేస్తామన్నారు. కుటుంబాల పరంగా కూడా కాంగ్రెస్ సాయం చేసే విషయంలో ఏమి చర్యలు తీసుకోబోతోంది కూడా సభా ముఖంగా తెలియజేస్తామన్నారు. రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు కూడా వస్తున్నందున ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ నలుగురు కూడా రాష్ట్రంలో అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. బిజెపి, వైసీపీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఒక్కటేనని ఆయన ధ్వజమెత్తారు. టిడిపి, బిజెపి కూటమిలో జగన్‌రెడ్డి కూడా కలిసి పోతే సరిపోతుందన్నారు. అనంతరం బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోబోతోందని 50వేల మందిని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 26వ తేది బహిరంగ సభ తర్వాత రాష్ట్రంలో మూడు నాలుగు బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కు, రాష్ట్ర రాజధాని, ప్రత్యేక హోదా తదితర అంశాలపైన ఈ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో నిర్వహించే కాంగ్రెస్ సభలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్దరామయ్యలు తదితరులు వస్తారన్నారు. ఈ నెల 26న అనంతపురంలో జరిగే సభకు మాత్రం మల్లిఖార్జున ఖర్గే, షర్మిలారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారన్నారు. దురదృష్టం కొద్ది కొన్ని పత్రికలు, కొన్ని ఛానెళ్లు ఆయా పార్టీలకు అంకితమై పని చేస్తున్నాయని అది వారి ఇష్టం అన్నారు. విలేకరులు జీతం కోసం పని చేస్తున్నారని, ఆ పరిస్థితుల్లో అనంతపురం సభలో ఫోటోగ్రాఫర్‌పై దాడి చేయడం అమానుషమన్నారు. ఈ దాడి పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాంటిదన్నారు. అనంతపురంలో వైసీపీ నిర్వహించిన సిద్ధం సభపై మీ కామెంట్రీ ఏమిటని అడగగా.. పల్లెల్లో బస్సులను ఏర్పాటు చేసి బస్సుకు రూ.20వేలు ఇచ్చి బిర్యాని పాకెట్లు మందు సప్లై చేశారని జనం చెప్పుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అది వైసీపీ సభనా, ప్రభుత్వ సభనా అన్నది అర్థం కావడం లేదన్నారు. ఆ సభకు ఆయాప్రాంతాల్లో అధికారుల సహకారం కూడా తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

పకడ్బందీగా కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమం-2024 కింద చేపడుతున్న కంటినేషన్ అప్డేషన్‌లో భాగంగా ఫామ్-6,7,8 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలియచేశారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితా విడుదల అనంతరం కంటినేషన్ అప్డేషన్‌లో భాగంగా ఫామ్-6.7.8 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపడుతున్నామన్నారు. ఫామ్-6,8కు సంబంధించి ఎలాంటి సమస్య లేదని, ఫామ్-7కు సంబంధించి డెత్ కేసులు, డూప్లికేట్ కేసులను పరిశీలన చేసి పరిష్కరిస్తున్నామన్నారు. వచ్చే మంగళవారం నాటికి జిల్లాకు 2.30 లక్షల కార్డులు రానున్నాయని, వాటిని పోస్టాఫీసు ద్వారా ఓటర్లకు అందచేస్తామన్నారు. హోం ఓటింగ్‌కు సంబంధించి 80 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు, పిడబ్లుడి ఓటర్లు ఎంత మంది వున్నారు అనేది క్షేత్రస్థాయిలో బిఎల్ఒల చేత గుర్తించడం జరుగుతోందన్నారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 1500 ఓటర్ల సంఖ్య దాటిన చోట ఈ వారంలోపు నూతన పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్ల జాబితాను తయారు చేస్తున్నామని, గత ఎన్నికల్లో 90 కన్నా ఎక్కువ ఓటు నమోదు, 10 శాతం కన్నా తక్కువ ఓటింగ్ నమోదు, 75 శాతం ఒక అభ్యర్థికి ఓటు వచ్చినా, తదితర ఏడు రకాల పారామీటర్స్‌తో పోలింగ్ స్టేషన్స్ గుర్తించడం జరుగుతోందన్నారు. జింక్ క్యారెక్టర్స్‌కు సంబంధించి వచ్చే శనివారంలోగా దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి వారం జరిగే సమావేశాలను ఉపయోగించుకోవాలన్నారు. కిందిస్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో నిర్వహిస్తున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, టిడిపి ప్రతినిధి చెరకుతోట పవన్‌కుమార్, వైసిపి ప్రతినిధులు కెవి రమణ, శ్రీనివాసులు, బిజెపి ప్రతినిధి ఈశ్వర్‌ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఎండి ఇమామ్, సిపిఐఎం బాలరంగయ్య, ఆర్ఆద్మీ పార్టీ మసూద్‌వలి, కలెక్టరేట్ కో ఆర్డినేటర్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ సెల్ సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, పాల్గొన్నారు.

హాజరైన అధికారులు

ఘోర రోడ్డు ప్రమాదం

- రోడ్డుప్రమాదంలో అనంతవాసి ఎస్సై రమణ మృతి
- మరో ఇద్దరు మృతి

ప్రమాదంలోని దృశ్యాలు , రోడ్డు ప్రమాదంలో అనంతవాసి ఎస్సై రమణ మృతి

అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో

మహబూబ్‌నగర్‌జిల్లాలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురానికి చెందిన ఎస్సైవెంకటరమణ, ఆయనఅల్లుడు పవన్‌తో పాటు కారుడ్రైవర్‌చంద్ర మృత్యువాతకు గురయ్యారు. ఈ రోడ్డు ప్రమాదంలో రమణ, కుమార్తె అనూష తీవ్ర గాయాలు గురైంది. ఆమె పరిస్థితి తీవ్రంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి అనంతపురానికి కారులో వస్తుండగా భుస్తుల్లాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ముందుగా వెళుతున్న లారీని ఓవర్టేక్ చేయబోతుండగా కారు చెట్టుకు ఢీకొని ఈప్రమాదంజరిగినట్లు చెబుతున్నారు. పూర్తివివరాలు అందాల్సి ఉంది. అనంతపురం జిల్లాకు చెందిన వెంకటరమణ చాలాకాలం కానిస్టేబుల్‌గా అనంతపురంలోని పని చేసే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం రాచర్ల ఎస్సైగా పని చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఎస్సై మృతి పట్ల పోలీస్ సిబ్బంది విషాదంలో మునిగారు. రమణ కుమార్తె అనూషకు ఈ మధ్యనే వివాహం జరిగిందని తెలియవచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జగన్ పాలనలో ప్రజలకే కాదు .... పాత్రికేయులకూ రక్షణ కరవు

- ఈ సారి ఎన్నికల్లో జగన్‌కు సింగిల్ డిజిట్ స్థానాలే గతి - రూ.5 కోట్ల ఆస్తి ఉన్న కేతిరెడ్డికి రూ.4వేల కోట్లు ఎలా వచ్చాయి?
- ప్రజలు తిరగబడి కొట్టే సమయం ఆసన్నమైంది - మండిపడిన గోనుగుంట్ల సూర్యనారాయణ

మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకే కాకుండా పాత్రికేయులకు కూడా రక్షణ కరవు అయ్యిందని ధర్మవరం మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. బుధవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల పాత్రికేయులు, పత్రికా కార్యాలయాలపై వైసిపి మూకలు చేసిన దాడులను ఆయన ఖండించారు. రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో ఫోటో గ్రాఫర్ కృష్ణను అమానుషంగా కొట్టి గాయపరిచారని ఆయన గుర్తుచేశారు. ఉరవకొండకు చెందిన మరో ఫోటో గ్రాఫర్‌తో పాటు కర్నూలులో ఓ పత్రికా కారాలయంపై జరిగిన దాడిని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. పాలనలోని తప్పులను ఎత్తిచూపుతూ వార్తలను రాస్తున్న పాత్రికేయులను బెదరించి అదుపులో ఉంచుకోవాలని ప్రభుత్వ పెద్దలు చూస్తున్నారని ఆయన అన్నారు. రాసిన వాటిలో తప్పులు ఉంటే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలే కాని బౌతికమైన దాడులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పత్రికలు బయట పెట్టిన తప్పులను సరిదిద్దుకోవాలని, లేకపోతే తాము తప్పుచేయలేదని నిరూపించుకోవాలని ఆయన సూచించారు. గతంలో తనపై అసత్య కథనం రాసిన సాక్షి దిన పత్రికపై కోర్టులో కేసు నమోదు చేసినట్లు ఆయన గుర్తుచేశారు. ఇప్పటికీ సాక్షి దినపత్రికలో రాస్తున్నవన్నీ అపద్దాలేనన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఇక రెండు నెలల తరువాత అధికారం కోల్పోయే జగన్ పరిస్థితి ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచుకున్న జగన్ పాలనలో కనీసం రోడ్లలో ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు కూడా నిధులు లేకపోవడంద దేనికి సంకేతమన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీలలో కూడా నిధులు లేకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామ పంచాయతీ నిధులను దారిమల్లించి వాడుకుని సర్పంచ్‌లకు విలువలేకుండా చేశారని ఆయన విమర్శించారు. లోపభూయిష్టమైన జగన్ పాలనను ప్రజలు గమనిస్తున్నారని ఈ సారి ఎన్నికల్లో వైసిపిని సింగిల్ డిజిట్ స్థానాలకే పరిమితం చేస్తారని తెలిపారు. జనం తిరగబడే దుస్థితి తెచ్చుకోవద్దని ఆయన హితవు పలికారు. అధికార పార్టీ వారి ఆగడాలకు పోలీసులు సహకరిస్తున్నారని ఆయన వాపోయారు. పోలీసులతో ఊడిగం చేయించుకోవడమేకాక వారి జీతాలను భారీగా తగ్గించిన విషయాన్ని పోలీసులు గుర్తించాలని ఆయన కోరారు. 170 సార్లు బటన్‌నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమచేశామని చెప్పుకుంటున్న జగన్ పలు రకాలుగా జనం నుండి దోకుకుంటున్న సొమ్ము మాటేమిటని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. లిక్కర్, గుట్కా, గంజాయి. ఎర్రచందనం, ఇసుకతో చేస్తున్న స్కాంల సంగతేమిటని ఆయన దుయ్యబట్టారు. నాడు-నేడు పేరుతో రూ.24 వేల కోట్లు అప్పు తెచ్చిన జగన్ నిజాయితీగా ఎంత వినియోగించారని ఆయన నిలదీశారు. ఇంకా 32వేల పాఠశాలల్లో నాడు-నేడు పనులు పూర్తి కాలేదని, చేసిన పనులను బిల్లులు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉన్నారని విమర్శించారు. గత టిడిపి పాలనలో ఒక్కసారి కూడా పెరగని విద్యుత్ బిల్లులను జగన్ ప్రభుత్వం అనేక సార్లు పెంచడంతో పాటు అదనంగా సర్‌చార్జ్‌లను విపరీతంగా పెంచి వసూలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ విధంగా వసూలు చేసిన రూ.58వేల కోట్లలో రూ.45వేల కోట్లు జగన్‌కు బినామీగా ఉన్న షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు కట్టబెట్టారని ఆయన వాపోయారు. మహారాష్ట్రలో రూ.35 వేల ప్రకారం ట్రాన్స్‌ఫారంలు కొనుగోలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.85 లక్షలతో అమ్ముతున్న విషయం ఎంతమందికి తెలుసన్నారు. పాత విద్యుత్ లైన్లను కొత్తవిగా చూపి రూ.20వేల కోట్లను అదనంగా దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీకి 45వేల ఎకరాల భూమిని అతితక్కువ ధరకు ధారాదత్తం చేయడంతో పాటు 20 సంవత్సరాల పాటు రూ.23వేల కోట్లు విలువచేసే పవర్, జిఎస్‌టి పన్నులు తగ్గించడం వెనుక మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. 2014-2019లో ఎన్‌పిఎగా ఉన్న ఈ కంపెనీకి ఇప్పుడు లక్షల కోట్లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నల పరంపర కురిపించారు.

5 ఏళ్లలో కేతిరెడ్డికి రూ.4వేల కోట్లు ఎలా వచ్చాయి?

గత ఎన్నికల్లో రూ.5 కోట్లు ఆస్తి ఉన్నట్లు అఫిడవిట్‌లో చూపిన ఎంఎల్ఎ కేతిరెడ్డికి ఈ ఐదేళ్ళలో రూ.4వేల కోట్లు ఎలా వచ్చాయని గోనుగుంట్ల ప్రశ్నించారు. ఇంత తక్కువ కాలంలో ఏమి చేసి సంపాదించారో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజల రక్తం పీల్చి అక్రమంగా సంపాదించేందుకు కేతిరెడ్డికి పోలీసు అధికారులు సహరించినట్లు తనవద్ద ఆధారం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమని, గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని కబ్జా మార్నింగ్‌గా మార్చుకుని దోచుకున్నారని ఆరోపించారు. కేతిరెడ్డి బాదితులు ధర్మవరం నుండి తరిమికొట్టే పరిస్థితి దాపురించిందని ఆయన మండిపడ్డారు. నియోజకవర్గంలో గుంతలమయమైన రోడ్లతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించలేని దుస్థితిలో ఉన్నాడని ఆయన దుయ్యబట్టారు. తన సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తునట్లు తెలిపారు. విద్యుత్ మోటార్ల రిపేరి, పైపులైన్ల మరమ్మత్తులు, విద్యుద్దీకరణ చేసి తాగునీటిని సరఫరా చేసేందుకు పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఎంఎల్ఎ అక్రమాలకు సహకరించిన పోలీసు అధికారులపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్‌లకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు పద్ధతులు మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో డిష్ రాజు, పరమేష్, చంద్ర, గిరిధర్, నరేంద్రనాథ్‌రెడ్డి, వీరనారప్ప, దుస్సా క్రిష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

సెక్టార్ అధికారుల పాత్ర ఎంతోకీలకం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

హాజరైన సెక్టార్, పోలీస్ సెక్టార్ అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సెక్టార్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరున్‌బాబు తెలియజేశారు. బుధవారం పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరం నందు ఎన్నికల ప్రక్రియపై సెక్టార్‌మరియు పోలీస్ సెక్టార్ అధికారులకు అవగాహన శిక్షన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జిల్లా కలెక్టర్‌తోపాటు డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, మాస్టర్ ట్రైనర్ , కదిరి డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి సూర్యనారాయణ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్టార్ అధికారులు నిర్వహించవలసిన విధులు, అమలు చేయవలసిన అధికారాలనుగురి ంచి జిల్లా కలెక్టర్ పలు అంశాలను వివరించారు. సెక్టార్ అధికారులు తమ విధులను ఎన్నికల కమీషన్ సూచనల మేరకు చక్కగా నిర్వహించిజిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ఎట్టిపరిస్థితుల్లోను విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని హితవుపలికారు. ముఖ్యంగా ఈవిఎం, వివిపాట్స్, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాల వివరాలు, జాబితా సిద్ధం చేసుకొనుట, బ్యాలెట్ కంట్రోల్ యూనిట్ పనితీరు,మాక్‌పోలింగ్ తదితర పనుల నిర్వహణకు పూర్త స్థాయిలో సంసిద్ధులై ఉండాలన్నారు. సెక్టార్, పోలీస్ సెక్టార్ అధికారులు సంయుక్తగా రూట్‌వారీగా పోలింగ్ స్టేషన్లను సందర్శించి, కనీసమౌళిక సదుపాయాలను వెంటనే కల్పించాల న్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మండల మెజిస్ట్రేట్ అధికారాలను జారీ చేయడం జరుగుతుందని జిల్లా సరిహద్దులు, నియోజ కవర్గ పరిధులలో ఎక్కడా కూడా అక్రమ మద్యం, డబ్బురవాణ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ఓటింగ్ పోలింగ్ శాతం ఎక్కువ, తక్కువ జరిగిన సమయంలో గల కారణాల ద్వారా పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రశాంత వాతావరణం ఉండే విధంగా ఓటర్లు స్వచ్ఛంధంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన నమూనాపోలింగ్‌కేంద్రాన్ని సెక్టార్ అధికారులు సందర్శించి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ఈవిఎంల వినియోగంపై డెమో ద్వారా అవగాహనకల్పించారు.

కళ్యాణదుర్గం టిడిపిలో అనూహ్య పరిణామం

- విభేదాలు విస్మరించి కలసిన వైరి వర్గాలు

మాట్లాడుతున్న నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి

అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టిడిపి టికెట్ కోసం ఇద్దరు నేతలు ఫోటాపోటీగా ఇన్నాళ్లు ప్రజలు ముందుగా ప్రజల ముందుకెళ్లి ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. గ్రూపుల వారీగా కార్యక్రమాలు నడిపారు. అయితే ఆ ఇద్దరు నేతలు ఒకవేదిక మీదికివచ్చి మాట్లాడడం చర్చిన యాంశంగా మారింది. ఇటీవల ప్రముఖ వ్యాపార వేత్త, ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత అలిమినేని సురేంద్రబాబు తమకు టిడిపిఅధినేత చంద్రబాబు నాయుడు నుంచి కళ్యాణదుర్గం టికెట్టు ఇస్తున్నట్లు సంకేతాలు ఇవ్వడంతో పాటు ఎన్నికల కోసం అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో టిడిపి క్యాంపు కార్యాలయం స్వగృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసి కార్య కలాపాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంతకాలం ఉప్పు నిపులా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి వర్గాలు తమ ఇద్దరి మధ్య నెలకొన్న విబేధాల నేపథ్యంలో మూడో వ్యక్తికి టికెట్టు దక్కే అవకాశం ఉందన్న భావనల మధ్య అనూహ్యంగా బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెండు వర్గాలు ఒకే వేదిక పైన కలిశారు. రెండు వర్గాలకు సంబంధించిన టిడిపి నాయకులు, కార్యకర్తలను అందరినీ సమావేశ పరిచి కళ్యాణదుర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం రెండు వర్గాలు వేరువేరుగా పని చేసిన మాట వాస్తవమేనని చిన్నచిన్న మన్స్పర్థాలు కారణంగా విడివిడిగా కార్యక్రమాలు నిర్వహజంచామని, అయితే తమలో ఉన్న విభేదాలను ఆసరాగా తీసుకొని కొందరు వ్యాపారులు కాంట్రాక్టర్లు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రాజకీయం చేసేందుకు తెగబడుతున్నారని, ఈ నేథ్యంలో తాము విబేధాలు విస్మరించి రెండు వర్గాలు కలిసికట్టుగా పనిచేసే కళ్యాణదుర్గంలో తెలుగుదేశం జెండాను ఎగురవేసేంఉదకు సన్నద్దం కావాలని, ఇప్పటి వరకు తెలుగుదేశం అధినేత అభ్యర్థిత్వంపై ఎలాంటి ప్రకటన చేయలేదని కనుక సమిష్టి పోరాటంతో ముందుకు సాగుదామని ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు మాజీ ఎమ్ల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిలు సంయుక్తంగా ప్రకటించి సంచలనం సృష్టించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్‌గా ఉమామహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యేగా ఉన్నం హనుమంతరాయ చౌదరిలు టికెట్ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని అయితే ఇంత కాలం పార్టీ కోసం జెండా పట్టిన ఏ నాయకుడైనా టికెట్ వస్తే వారి కోసం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునివ్వడం గమనార్హం. అయితే కొందరు నాయకులు మాటమాత్రమైన తమతో సంప్రదించకుండా నాయకులు ఇద్దరూ విబేదాలు విస్మరించి ఏకమైనంత మాత్రాన తామేలా అంగీకరిస్తామని కొందరు కార్యకర్తలు సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పత్రికా స్వేచ్ఛను కాలరాయాలని చూస్తే ఊరుకోం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై జరిగిన దాడిని నిరసిస్తూ కళ్యాణదుర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ పత్రికా స్వేచ్ఛను కాలరాయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. అంబేద్కర్ వవిగ్రహం ఎదుట మోకాళ్లపై నిలుచుని విలేకరిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాంభూపాల్‌రెడ్డి, పిసిసి సభ్యులు తిమ్మప్ప, డిసిసి ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి కరీం, భాస్కర్‌రాజు, డిసిసి కార్యదర్శిలు తిప్పేస్వామి, చాపిరి బలరాం, ఏ బ్లాక్ అధ్యక్షుడు జియావుద్దీన్, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ అశోక్, కంబదూరు మండల కన్వీనర్ ఈరన్న, శెట్టూరు మండల కన్వీనర్ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు బోయ నాగరాజు, సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి, ఫకృద్దీన్, కరెంట్ గోవిందు, కొలిమి దాదాపీర్, ఈశ్వర్ ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉద్దీప్ సింహా, కుందుర్పి మోహన్, చెన్నంపల్లి మధు, మ ఆరుతి, రవి, శివన్న, చాపిరి పరమేశ్వరప్ప, పాల్వాయి పార్థ, సెల్ పాయింట్ రామాంజినేయులు, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్య భోజన వసతి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

భోజనం తింటున్న టిడిపి కార్యకర్తలు

తెలుగుదేశం ఆర్టీ నేత అమిలినేని సురేంద్రబాబు టిడిపి కార్యకర్తలకు ఏర్పాటు చేసిన అన్న వసతిని ప్రతి ఒక్కరూ మెచ్చుకోక తప్పడం లేదు. వివిధ పనుల నిమిత ం వచ్చే పార్టీ నేతలు, కార్యకర్తలు అక్కడ భోజనం చేసుకుని వెళ్తున్నారు. దీంతో అన్నదాత సుఖీభవ అంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆశీర్వదిస్తున్నారు.

8వ తరగతి విధ్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

బ్రహ్మసముద్రం పిబ్రవరి 21 ప్రభాతవార్త,

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండంలోని వేవులపర్తి జడ్‌పిహెచ్ పాఠశాలలో వైసీపి ప్రభుత్వం విధ్యార్థులు టెక్నాలజీని అవలంబించుకోని డిజిటల్ విధ్యద్వారా విధ్యార్థులకు మరింత మెరుగైన విధ్యఅందుతుందన్న ఉద్దేశంతో 8వతరగతి విధ్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయాలన్న కార్యక్రమంలో భాగంగా వైసీపి నాయకులు మంజునాథ, ఈశ్వరప్ప, ధనుంజయ, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విధ్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీచేశారు.

నాగిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్‌వద్ద అన్నదాతలు ధర్నా

బ్రహ్మసముద్రం పిబ్రవరి 21 ప్రభాతవార్త,

సబ్‌స్టేషన్‌వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని నాగిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్‌వద్ద అన్నదాతలు ధర్నా, వాహనాల రాకపోకలు నిలిపి, రోడ్డుపైనే వంటలు వండుకునితిని నిరసన నిర్వహించారు. సంజావరంకు వచ్చేప్రీఫేస్ కరెంట్ లో ఒల్టేజితో మోటర్‌లు కాలిపోతున్నాయని సబ్‌స్టేషన్‌లో త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలంటే మండలంలో రెండు సబ్‌స్టేషన్‌ల ద్వారా మండలంలో అన్ని గ్రామాలకు కరెంట్ సప్లేవుంది రెండు సబ్‌స్టేషన్‌ల ద్వారా త్రీఫేస్ సప్లేఇస్తే ఫీడర్‌లలో 11కేవి లైన్ కట్‌అవుతుందని రైతులకు 9 గంటల విధ్యుత్ ఇస్తామని 7 గంటలే ఇస్తున్నారని ఇస్తున్న 7 గంటలు సరిగా ఇవ్వడంలో అధికారులు విఫలం అయ్యారని మండిపడ్డారు. ఎరడికేర, పడమటి కోడిపల్లి గ్రామాల మధ్య సబ్‌స్టేషన్ వేస్తేరైతుల సమస్యలు తీరుతాయి ఇప్పటికైనా రైతుల గోడును తెలుసుకొని రైతేరాజు అని ప్రభుత్వాలు మాటల్లో చెప్పకుండా చేతల్లో చూపెడితే రైతు భాగుపడతాడని రైతులు విమర్శించారు. కరెంట్ ఏళ బాలచందర్ సమస్యను మూడురోజుల్లో పరిష్కరిస్తామని చెప్పడంతో రేతులు ధర్నాను విరమించారు.

శ్రీరంగ పురంలో శ్రీశ్రీ రంగనాథస్వామి ఉత్సవ వేడుకలు

బెలుగుపన్న, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



రంగనాథస్వామి మూల విరాట్

మండల పరిధిలో శ్రీరంగపురం గ్రామంలో శ్రీశ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో పి.రంగనాథునికి ఉత్సవ వేడుకలు నిర్వహిస్తామని ఆ గ్రామానికి చెందిన సర్పంచు సాహితీరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 23, 24 తేదీల్లో ఉదయం మంగళహారతులు, అభిషేకాలు, సుప్రబాద సేవలు నిర్వహిస్తామని 24న రథోత్సవాన్ని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తామని తె లిపారు. ఈ గ్రామానికి కర్ణాటక రాష్ట్రం నుంచి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. దేవాదాయ శాఖ అధికారి శోభ, మారుతిరెడ్డి తదితరులు పాల్గొంటారు.

వాలంటరీ వ్యవస్థ ద్వారానే ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు...

సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

సన్మానించిన వాలంటర్లతో ప్రజా ప్రతినిధులు...

వాలంటరీ వ్యవస్థ ద్వారానే ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు ఇంటి వద్దకే అందుతున్నాయని రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. వరసగా నాలుగో ఏడాది ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు అవార్డుల ప్రధానోత్సవం చేయు కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తున్న వాలంటీర్లను వరుసగా నాలుగో ఏడాది కూడా సత్కరిస్తున్న నేపథ్యంలో కణేకల్లు మండల ప్రజా పరిషత్ నందు రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండల వాలంటీర్లకు నిర్వహించిన సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు ప్రధానోత్సవం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వాలంటీర్లు వారధులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క వాలంటీర్ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారి క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రజలకు వివరించి జగనన్నకు మద్దతు తెలపాలని కోరారు. నవరత్నాల పథకాలు, పరిపాలన సంస్కరణలను వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైన్యమే వాలంటీర్ వ్యవస్థ అన్నారు. రాబోయే రోజుల్లో వాలంటీర్లు బావి లీడర్లు కాబోతున్నారని, మనం అందించిన సంక్షేమ పథకాలను చేసిన లబ్ది ప్రజలకి వివరించి చైతన్యవంతులని చేసే బాధ్యత మీపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారెన్న, జడ్పిటిసి పద్మావతి, ఎంపిపి సంధ్య, మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు వందనం....

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా సమన్వయకర్త మెట్టు

ప్రజలకు ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు పురస్కారాలు ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని, అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు పురస్కారాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తున్న వాలంటీర్లను వరుసగా నాలుగో ఏడాది కూడా సత్కరించడం వారిలో ఉత్తేజాన్ని పెంచి ప్రజలకు మరింత బాధ్యతగా సేవలందించేలా చేయడమే నని ఆయన తెలిపారు. వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు ప్రధానం చేయడం వాలంటీర్ల లో నూతన ఉత్తేజాన్ని పెంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా వారిలో బాధ్యత పెంచడం అని మెట్టు పేర్కొన్నారు. పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్క వాలంటీర్ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారి క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రజలకు వివరించి జగనన్నకు మద్దతు తెలపాలని మెట్టు ఈ సందర్భంగా కోరారు. నవరత్నాల పథకాలు, పరిపాలన సంస్కరణలను వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైన్యమే వాలంటీర్ వ్యవస్థ అని, రాబోయే రోజుల్లో వాలంటీర్లు పై మరింత బాధ్యత పెరుగుతుందని మెట్టు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.రఘునాథ్, తహసీల్దార్ బాలఈశ్వర్‌రెడ్డి, పరిపాలనఅధికారి బలరాంరావు, ఈఓఆర్డీ నాగభూషణం, సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, రుద్రేష్, గంగమ్మ, పరమేశ్వర్, ఎంపిటిసిలు సుజీమహేష్, వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్, మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, ఎంపిపి పవిత్ర, జడ్పిటిసి హసీనాబాను, వైస్ఎంపిపి బళ్లారి లింగయ్య, స్కూల్‌కమిటి ఛైర్మెన్ తొండే వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, జిల్లా వైకాపా మైనార్టీ కార్యదర్శి ఖాసీంపీరా, నాయకులు సింగాడి జగదీష్, మండల మైనార్టీ నాయకుడు రహంతుల్లా, శివరామిరెడ్డి, సింగాడి మంజునాథ్, నాగయ్య, నల్లబండ్ల వంద్రప్ప, ఎర్రిస్వామి, అంగడి గోవిందు, చంద్ర, గంగిరెడ్డి, సురేష్, ఆంజినేయులు, బొమ్మన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రమైన నీటిలో అన్నం ప్లేట్లు శుభ్రం

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

అపరిశుభ్రమైన నీటి తొట్టెలో ప్లేట్లు కడుగుతున్న విద్యార్థులు

కాంపౌండ్ వాల్ దాటి వస్తున్న విద్యార్థులు...

పాఠశాలల్లో పరిశుభ్రత చాలా ముఖ్యం పాఠశాల అనేది విద్యార్థులు ఒకచోట చేరి వారి వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకునే ప్రదేశం. పరిపూర్ణ వ్యక్తిత్వం కోసం, మరింత సమర్థవంతమైన అభ్యాసం కోసం పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలి అయితే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్నం బోజనం అనంతరం విద్యార్థులు అన్నం ప్లేట్లు అపరిశుభ్రంగా ఉన్న తొట్టిలో ప్లేట్లు కడుగుకోవడం చాలా బాధాకరమని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చరిత్రలో ఎన్నడూ చేయలేని విధంగా పాఠశాలలు అభివృద్ధి చేశారు. నాడు-నేడు ద్వారా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులు సురక్షితంగా పరిశుభ్రంగా ఉండటానికి ఎంతో గాను కృషి చేస్తోంది. ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు అభివృద్ధి ముఖ్యమంత్రి చేస్తుండగా అపరిశుభ్రమైన నీళ్లతొట్టెలలో అన్నం ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి కాంపౌండ్ వాల్ దాటి స్కూల్ బయట ఉన్నట్టు వంటి అపరిశుభ్రంగా ఉన్న నీటి ద్వారా ప్లేట్లు కడుకున్నటువంటి వచ్చిన విద్యార్థులు వీడియో సోషియల్ మీడియాలో వైరల్ అవుతుంది. దేశంలో ఎక్కడాలేని విధంగా సర్కారు బడిలో కార్పొరేట్ తరహా తగిన విద్యతో పాటు, ఉచితంగానే జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం సౌకర్యాలు కల్పించింది. సరైన పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యం కూడా విద్యార్థులకు ఎంతగానో అవసరం, సురక్షితమైన తాగునీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, చేతులు కడుక్కోవడం వంటి ఇతర సౌకర్యాల పాఠశాల పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యం ఎంతో అవసరం. ఎందుకంటే పిల్లలు పాఠశాలలో ఎక్కువ సమయం గడుపుతుంటారు. అపరిశుభ్రంగా ఉన్నటువంటి నీటి ద్వారా విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

పాఠశాలలో నీళ్లు సంవృద్ధిగా ఉన్నాయి.....ఎంఈఓ : ఈ విషయం పై ఎంఈఓ రామచంద్రను ప్రభాతవార్త వివరణ కోరగా పాఠశాలలో మంచినీరు సంవృద్ధిగా ఉన్నాయని, విద్యార్థులు ఎవరూ లేని సమయంలో అక్కడకి వెళ్లి ప్లేట్లు కడుకున్నారని పేర్కొన్నారు.

ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌సిపి నాయకులు...

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

ఎంపిడిఓను కలిసిన ఆర్‌సిపి నాయకులు...

బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ గౌరీదేవిని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ డివిజన్ కార్యదర్శి ఎస్‌వి. ఆంజినేయులు బుధవారం మర్యాదపూ ర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గౌరీదేవి మండల ప్రజలకు అన్ని విధాలుగా మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెచ్.నాగరాజు, ఓబుళేషు, రామాంజినేయులు, రామచంద్ర, పెన్నప్ప, తిప్పయ్య, జయరాములు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

వైఎస్ఆర్ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి వైసిపి హిందూపురం నాయకులు వేణురెడ్డి తదితరులు బుధవారం వైసిపి కార్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం రామచంద్రారెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

తెలుగుతల్లి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉదయ్, తదితరులు

మాతృభాషదినోత్సవ వేడుకలను బుధవారం హిందూపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేలాపురం కూడలి వద్ద వున్న తెలుగుతల్లి విగ్రహానికి లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్ కుమార్, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాతృభాషఅయిన తెలుగును నిర్లక్ష్యంచేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, మింటు, శ్యాంబాబు, చందన్, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పరిశ్రమలో మంటల దృశ్యం

హిందూపురం రూరల్ గొల్లాపురం పారిశ్రామిక వాడలో కుబేరస్టీల్ పరిశ్రమలో బుధవారం లీకేజి వల్ల పేలుడుతో అగ్నిప్రమాదం సంభవించింది. వెంటనే అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగా ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇందులో కొందరుకార్మికులు స్వల్పంగాగాయపడినట్లు అప్‌డేట్ పోలీసుస్టేషన్ సిఐ తెలిపారు.

శుభ కార్యక్రమాలలో పాల్గొన్న... బండి క్రిష్టప్ప

రాయదుర్గం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



వధూవరులను ఆశీర్వదించిన బండి

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం ఆయన ఆ సేవా సమితి సభ్యులతో కలిసి రాయదుర్గం రూరల్ ఆయత్తపల్లి గ్రామంలో జరిగిన ఆది మల్లయ్యస్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన ఆది మల్లయ్యస్వామి ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు, వైకాపా నాయకుడు మాధవరెడ్డి, వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్యక్షులను స్వామివారి ఆలయ ప్రాంగణంలో సన్మానించారు. అనంతరం రాయదుర్గం పట్టణంలోని బిటిపి రోడ్డులో ఉన్న బిఎన్‌టి రఘు దంపతుల ఆహ్వానం మేరకు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను గౌతమి, గోవర్ధన ఆశీర్వదించారు.

విరాళం వితరణ.... రాయదుర్గం కొండ ప్రాంతంలో వెలసిన హాజరత్ సయ్యద్ జాఫర్ షావలి ఉరుషు సేవా కార్యక్రమాలకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున అధ్యక్షులు బండి రూ.2,100లు విరాళం అందజేశారు. దర్గా కమిటి సభ్యులు ఆయన స్వగృహంలో కలుసుకొని ఉరుసుకు సంబంధించిన వివరాలు తెలిజేయడంతో ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతో చర్చించి కమిటి సభ్యులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, పైతోట ముత్తయ్య, మిత్రులు విశాంత్రి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు ఉన్నారు.

నేడు వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం...

ఎంపిడిఓ గౌరీదేవి....

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఉన్నతాధికారులఆదేశాలమేరకు మండలంలోని గ్రామవాలంటీర్లకు సన్మాన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయము నందు నేడుసాయంత్రం నాలుగుగంటలకు ఉంటుందని ఎంపిడిఓ ఎం.గౌరీదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, నియోజకవర్గం సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంనకు మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ వాలంటీర్లు హాజరు కావాలని పేర్కొన్నారు.

పులమతిలో గడపగడపకు మన ప్రభుత్వం

లేపాక్షి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని పులమతి గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచు అశ్వర్థనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం సమన్వయకర్త దీపిక, మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, కోడిపల్లి సర్పంచు మంజునాథ్, ఆదినారాయణ, స్థానిక నాయకులు ప్రభాకర్, కరియప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ లబ్ది పొందిన ప్రతి కుటుంబాన్ని పలుకరిస్తూ వచ్చే ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలవాలని వారు కోరారు. విద య, వైద్యానికి పెద్దపీట వేసిన ఈ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకరావడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని దీపిక పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు

ఎట్టకేలకు నేడు ప్రభుత్వ ఆసుపత్రి "పరిపాలన అధికారి "గా భాధ్యతల స్వీకరణ

గుంతకల్లు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన "పరిపాలన అధికారి " గా భాధ్యతల నిర్వహణలో ఆర్.రామ్‌ప్రసాద్‌రావు.

జిల్లా, స్థానిక వైద్యాధికారుల అలసత్వమో.. లేక నిర్లక్ష్యమో.. కాని గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో " పరిపాలన అధికారి " (అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్)గా భాధ్యతలు ఆర్.రామ్‌ప్రసాద్‌రావు స్వీకరించారు. బుధవారం గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత పదేళ్లకు పైగా ఖాళీగా ఉన్న " పరిపాలన అధికారి " భాధ్యతల నిర్వహణలో ఎట్టకేలకు జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి (డిసిహెచ్ఎస్) డాక్టర్ పాల్ రవికుమార్ ఆదేశాలతో భాధ్యతల స్వీకరణ జరిగినట్లు సమాచారం. సదరు ఆదేశాల వివరాలను ఆయనను కోరగా... గత పదేళ్లకు పైగా సదరు " పరిపాలన అధికారి " నియామకాలు తూతూ మంత్రంగా ఒక్కొక్కరుగా కొనసాగిన వైనం ఉందని, అందులో నాటి అధికారుల వైఫల్యం కారణం ఉండవచ్చన్నారు. తాను రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి నుండి 23-06-2023లో సాధారణ బదిలీలలో భాగంగా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. కాగా గుంతకల్లులో విధుల నిర్వహణలోనే తనకు 28-10-2023లో పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం అందించిన ఉత్తర్వులతో తాత్కాలిక తీరులో నామమాత్రంగా విధులను నిర్వహిస్తున్నామన్నారు. కాని తనకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ ఆసుపత్రిలో " పరిపాలన అధికారి " గుర్తింపుగా సంపూర్ణ భాధ్యతలను అప్పగించడంలో అలసత్వం వహించడంను జిల్లా డిసిహెచ్ఎస్ అధికారికి సమాచారం అ ందిందన్నారు. ఈక్రమంలో ఆయన నేరుగా తన ఆదేశాలుగా తన కార్యాలయం ను ండి భాధ్యతలను అప్పగించడం ప్రస్తుతం జరిగిందన్నారు. తనవంతుగా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తూ ఆసుపత్రి వైద్య అధికారులు, సిబ్బందితో పాటు అందరి సమన్వయంతో భాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామన్నారు.

ఓట్లు బిసిలవి...సీట్లు అగ్రకులాలకా?

- బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న బిసి నాయకులు

బిసిలందరూ ఏకమైతేనే రాజ్యాధి కారం సాధ్యమౌతుం దని, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.శంకర్రావు పేర్కొ న్నారు. బుధవారం బిసి సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంను జిల్లా అధ్యక్షులు నామాల శంకర్ అధ్యక్షతన పుట్టపర్తిలోని శిల్పారామంలో జరిగింది. తొలుత గణేష్ సర్కిల్‌నుండి శిల్పారామం వరకుర్యాలీగా వెళ్ళి అక్కడ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శంకర్‌రావు మాట్లాడుతూ, బిసి కుల సంఘాలుగా విడిపోయిందుల సమాజంలో 80శాతం ఉన్న బిసిలకు కేవలం పార్టీ జెండాలు మోయడానికి పనికి వస్తున్నారని, ఓట్లు మనవి, సీట్లు 20 శాతం ఉన్న అగ్రకులాల వారికా అని ప్రశ్నించారు. కులాలతో పని లేకుండా పార్టీలకు అతీతంగా ఏకమైన బిసిలు రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బిసి అభ్యర్థులను గెలిపించుకున్నప్పుడే చట్టసభల్లో తమవాణి వినిపించవచ్చని, మన హక్కులను సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి రమేష్, మాజీమున్సిపల్ ఛైర్మన్ పి.సి.గంగన్న, వివిధ పార్టీల బిసి నాయకులు సామకోటి ఆదినారాయణ, కొట్టాల శ్రీరాములు, మాజీ డిఎస్‌పి వేణుగోపాల్, కొండమరాజు, హరికృష్ణ, పుట్ల గంగాద్రి, మల్లెల జయరాం, పల్లపు జయచంద్ర, జెరిపిటి కృష్ణమూర్తి, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి శివప్ప, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

03ATP21_03ATP21.qxd 22-02-2024 AM 12:01 Page 1

ముస్లిం మైనార్టీలను మోసగించిన ముఖ్యమంత్రి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను దగా చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ సైబుద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి జెయం బాషా, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ ఆరోపించారు. బుధవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ.. అబద్దపు హామీలు, తప్పుడు వాగ్దానాలతో యావత్ ఆంధ్ర, రాష్ట్ర ముస్లిం మైనార్టీలను నిట్ట నిలువునా మోసం చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదు సంవత్సరాల కాలం పూర్తి అవుతున్న తరుణంలో మళ్లీ ఒకసారి మైనార్టీలను మోసం చేయడానికి నేను మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తానని హాస్యాస్పదంగాను ఉందని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మైనార్టీల పట్ల ఉన్నటువంటి చిత్తశుద్ధితో ముస్లిం మైనార్టీలకు షాదీతోఫా పథకం పేరిట 40వేల మంది మైనార్టీలకు అందించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దక్కుతుందని, అలాగే దుల్హాన్ పథకం 50 వేల రూపాయలు, హజ్ హౌస్లకు ఏర్పాటు, సబ్సిడి రుణాలు, మైనార్టీల ఆస్తుల పరిరక్షణ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందేవి, ఇవాళ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మైనార్టీల సంక్షేమ పథకాలు అన్నింటినీ నిర్వీర్యం చేస్తూ ముస్లిం మైనార్టీలను నిట్ట నిలువునా నమ్మింటి వంచించారని రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ లందరూ ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సంసిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నేతలు

వివిధ సమస్యలతో ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

అమడగూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారుల వాదోపవాదాల నడుమ సమావేశం సాగింది. అనంతరం తహశీల్దార్, ఎంపిపి మాట్లాడుతూ రాబోయే వేసవికాలంను దృష్టిలో వుంచుకుని గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వైకెపి సిసిలు కొన్ని గ్రామాల్లో గ్రూపుల మధ్య బుక్ యానిమేటర్లకు సిసిలు గొడవలు పడి గ్రూపు సభ్యులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వాటిపై అధికారులు దృష్టి సారించి సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తమ విధులు నిర్వహించాలన్నారు. హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ వనం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకం కింద 1607 గృహాలు మంజూరు కాగా ప్రధా నమంత్రి ఆవాస్ యోజన కింద 400 గృహాలు మంజూరు అయ్యాయన్నారు. మొత్తం 2007 గృహాలకు గాను 207 గృహాలు పూర్తి అయ్యాయని, 400 గృహాలు మూతలు పడ్డాయని 575 గృహాలు గోడ నిర్మించారని 100 గృహాలు సగంలో వున్నాయని, బేస్‌లెవల్ 125 గృహాలు వున్నాయని నిర్మాణాలు చేపట్ట నవి 200 గృహాలు వున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం లో తహ శీల్దార్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంఎ ండిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎఇ చంద్రనాయక్, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నకల్ చెన్నప్ప, అనిల్‌గుప్తా, సర్పంచులు సద్దపల్లి శ్రీధర్‌రెడ్డి, షబ్బీర్, సరస్వతి శంకర్, ప్రకాష్‌రెడ్డి, రాజు, సురేందర్‌రెడ్డి, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, నాగరాజు, శ్రీరాములు, నారాయణ, సూర్యనారాయణరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సమమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం

కదిరి టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అయోధ్య సీతారాముల కళ్యాణోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బుధవారం వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గత 20 రోజులుగా కదిరి సేవాభారతి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవంపై డివిజన్ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా చాగంటి కోటేశ్వరరావు, దక్షిణాధిరాష్ట్రాల ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ భరత్‌కుమార్, ప్రముఖ కేశవ్‌జీ, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అత యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా చాగంటికోటేశ్వరరావు భక్తులకు శ్రీరాముని సీతాదేవిల మహోత్సవంపై భక్తులకు వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్, సేవా భారతి స్వామివారు ఈ ప్రాంతి ప్రజలు రైతు సుఖసంతోషాలు, పాడి పంటలతో స్వామివారి ఆశీస్సులు ఎల్లకాలం ఈ ప్రాంత ప్రజలపై ఉండాలన్నారు. ఛాగటికోటేశ్వరరావు ప్రవచనాలు భక్తులకు వివేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, వైసీపీ బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, సేవా భారతి అధ్యక్షులు చెన్నరాయుశెట్టి, శరత్‌కుమార్‌రెడ్డి, ఉత్తమ్‌రెడ్డి, డీఎల్ ఆంజినేయులు, సేవాభరాతి సభ్యులు, వాలెంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

జర్నలిస్టులపై దాడి అమానుషం
- నగర టిడిపి మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో గత ఆదివారం జరిగిన సీఎం జగన్ సిద్దం సభకు వార్త సేకరణకు వెళ్లిన ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం అమానుషం అని అనంతపురం నగర టిడిపి మహిళ అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. బుధవారం ఆమె స్వగృహంలో టిడిపి తెలుగు మహిళా విభాగం తరుపున జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండించారు. విజయశ్రీరెడ్డి మాట్లాడుతూ.. కులం, మత రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండించారు. విజయశ్రీరెండ్డి మాట్లాడుతూ.. కులం మత రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా ప్రభు త్వం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ, నగర తెలుగు మహిళా సంఘం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.

విజయశ్రీరెడ్డి

ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణ దాడి ఘటనలో ఒకరి అరెస్టు
- హత్య యత్నం కేసు నమోదు - జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి ఘటనలో కూడేరు మండలం మరుట్ల-2 కాలనీకి చెందిన మిద్దె ఎర్రిస్వామిని మంగళవారం అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ కెకె అన్బురాజన్ తెలిపారు. ఇతనిపై హత్య యత్నం కేసు నమోదు చేశామన్నారు. శ్రీకృష్ణపై జరిగిన దాడి ఘటనలో ఇదివరకే కేసు నమోదు చేశామన్నారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపామని, దాడి చేసిన వారిని గుర్తించే పనిలో ఉన్నామని తెలిపారు. ఈ దాడి ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఇప్పటికే ఆరుగురిని గుర్తించామని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. దాడికి పాల్పడిన వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం అరెస్టు చేసిన మిద్దె ఎర్రిస్వామిని బుధవారం కోర్టుమ ఉందు హాజరు పరుస్తామన్నారు.

గుర్తుతెలియని వ్యక్తులు అరటితోటకు నిప్పు

కాలిపోయిన అరటి తోటను పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మం డల పరిదిలోని అమ్మవా రిపేట గ్రామానికి చెందిన పాలమూరి వెంకట గిరి తనకు ఉన్న 4 ఎకరాల్లో అరటి సాగుచేస్తున్నారు.అరటి పంట చేతికొచ్చి నది రెండు, మూడు రోజుల్లో పంట కోసేసమయంలో బుధ వారం గుర్తు తెలియని వ్యక్తులు అరటితోటకు నిప్పు పెట్టడ ంతో అరటి తోటలో మంటలు రావడంతో ఇరుగు పొరుగు రైతు లు గమని ంచి రైతుకు సమాచారం ఇచ్చారు.రైతు ఫైర్‌ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదు పుచేశారు.ఈ సందర్భంగ రైతు మాట్లడుతూ అరటి పంట కోసం లక్షల రూపాయలు బ్యాంకుల్లో, ప్రవేటు వ్యక్తుల వద్ద అప్పులుచేసి పంటలు సాగుచేశామని పంట కోతకొచ్చిన సమయంలో ఇలా జరగడం చాలా భాదకరంగ ఉందన్నారు.చేసిన అప్పులు ఏవిదంగా తీర్చాలి ఈ సంఘట నలో రైతుకు సుమారు 6లక్షల రూపాయల వరకు నష్టం వచ్చింది.వి షయం తెలుసుకున్న వైసీపీ మండల ఇన్‌చార్జి ఆలూరి రమణ రెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, జెసీఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి,వైస్ ఎంపీపీ 2,సాకేలక్ష్మి నారాయణ, ముత్యాలు రంగ, జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, చెదుళ్ళ సర్పం చు శ్రీనివాసురెడ్డి,రైతు వెంకటగిరిని పరామర్శించారు.

పదో తరగతి పరీక్షల జిల్లా అబ్జర్వర్‌గా రాఘవరెడ్డి

అనంతపురం న్యూటౌన్,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

జిల్లాలో మార్చి 18 నుంచి 30వ తేదీ జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్‌స్కూల్ టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల జిల్లా అబ్జర్వర్‌గా ఆర్జేడీ వై.రాఘవరెడ్డిని నియామిస్తూ విద్యాశాఖ కమీషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్జేడీనే శ్రీ సత్యసాయి జిల్లాకు కూడా అబ్జర్వర్‌గా ఉంటారని కమీష నర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన పరీక్షలు ప్రారంభం అయ్యే రోజు నుంచి అయిపోయే వరకు ఉమ్మడి జిల్లాలో ఉంటారు.

ఆర్జేడీ వై.రాఘవరెడ్డి

వేల సంవత్సరాల ప్రాచీన భాష

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముక్య అతిథిగా విచ్చేసిన జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి మాట్లాడుతూ.. తెలుగు భాషకు మూడు వేల సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. తెలుగు భాషకు సంగీత శ్రావ్యత ఉందని, నికోలోకోంటి వంటి విదేశీ యాత్రికులు ప్రశంసలు కురిపించిన భాష అని వివరించారు. హాల్డేస్ వంటి జంతు శాస్త్రవేత్తలు భారతీయ భాషలలో జాతీయ భాషగా చేయదగిన అర్హత ఒక్క తెలుగు భాషకు మాత్రమే ఉందని చెప్పిన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగు శాఖ అధ్యక్షులు డా.పి.విజయకుమార్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణ దేవరాయల చేత గౌరవాన్ని తెలుగు శాఖ అధ్యక్షుడు డా.పి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణ దేవరాయల చేత గౌరవాన్ని పొందిన భాష అని కీర్తించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ హేమామాలిని భాష ఔనత్యాన్ని వివరించారు. సంస్కృత అధ్యాపకులు సుధామ వంశి తెలుగు భాషకు ఇతర భాషలలో ఉన్న సంబంధాన్ని గురించి చెప్పారు. పద్య పఠనంలో విజేతలకు ధ్రువపత్రాలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు అంకే శ్రీనివాస్, అంకే మధన్ మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి కందికుంట ఎన్నికల ప్రచారం

కదిరి టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ నేడు గురువారం ఉదయం 11:30 గంటలకు నరసింహస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు బుధవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించనున్నారు. అభివృద్ధి, సంక్షేమం, చంద్రబాబుతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ప్రచార కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వారు కోరారు.

నూతన ఎస్ఐకి సన్మానం

అమడగూరు,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అమడగూరు మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మక్బుల్‌బాషను స్థానిక సచివాలయం కన్వీనర్ దొడ్డప్ప, పారిశుద్ధ్య కార్మికులు పూలమాల లతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

అనంతరం వారు ఎస్ఐతో మాట్లా డుతూ ప్రశాంతతకు మారుపేరైన అమడగూరు మండలంలో ఎలాంటి రాజకీయ అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి రక్షణ, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.ఆదినారాయణ, జె.శివప్ప, అంజనప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పేర్వెల్ డే

అమడగూరు,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని శీతిరెడ్డిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సరస్వతిపూజను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సీనియర్ విద్యార్థులకు పేర్వెల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యక్షతన అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శకాలు తెలియచేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ చూస్తూ చదువులను నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శలు వున్నాయని, విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని చక్కగా వినియోగించుకుంటూ నేటి పోటీ ప్రపంచంలో ఛాలెంజ్‌గా నిలవాలని కోరారు. అనంతరం జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులు ఆత్మీయంగా ఆహ్వానం పలుకుతూ జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శాన్వాజ్, రఘునాథ్‌రెడ్డి, సూర్యప్రకాష్, గంగన్న, హిందా దుల్లా, జయరాం నాయక్, నాగేందర్‌రెడ్డి, ఎల్లప్ప, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

యల్లనూరులో ఈవిఎంలపై అవగాహన

యల్లనూరు,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం ఈవిఎంపై తహశీల్దార్ జయప్రసాద్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేసేవారు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ వివి ప్యాట్స్‌ల గురించి తెలుసుకోవాలన్నారు. ఎలా ఓటు వినియోగించుకోవాలన్న దానిపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టారల్ ఆఫీసర్ విజయశేఖర్‌నాయుడు, సంబంధిత బిఎల్ఒలు పాల్గొన్నారు.

ఈవిఎంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

5వవార్డులో పర్యటించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పట్టణంలోని 5వవార్డులో యువ నాయకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి బుధవారం పర్యటి ంచారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల యోగక్షేమాలు తెలుసుకు ంటూ ప్రభు త్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు వైకాపాను ఆదరిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బైకు ర్యాలీలో పాల్గొన్న సాయిప్రతాప్‌రెడ్డి

వైసిపికి పట్టం కట్టండి -కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టాలని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన పెద్దవడుగూరు మండలంలో ముచ్చుకోట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరుగూ ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యలు తెలుసుకుం టూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైసిపిని గెలిపించాలని ప్రజ లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

పలు వివాహాలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన వివాహవేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా రమేష్‌రెడ్డి నూతన వధూ వరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌రెడ్డి

వివాహ వేడుకలకు హాజరైన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పట్టణంలో బుధవారం జరిగిన వివాహ వేడుకకు యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వధూవరులతో కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికిలో కుట్టుమిషన్ కేంద్రాలు ప్రారంభం

యాడికి,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తన తండ్రి పేరుమీద ఏర్పాటు చేసిన చవ్వా ఆదినారాయణరెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా బుధవారం కుట్టు మిషన్ కేంద్రాలను ప్రారంభించారు. యాడికి మండలంలోని గుడిపాడు, చింతలాయపల్లి, కొట్టాలపల్లి, కోన ఉప్పలపాడు గ్రామాల్లో కుట్టుమిషన్ కేంద్రాలను గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మూడు నెలలు టైలరింగ్‌లో ఆయా గ్రామాల మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇస్తారని ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, బాలాంజనేయులు, పుల్లయ్య, చిన్న శ్రీరాములు, నారాయణస్వామి, రామ చంద్రారెడ్డి, రాజా, రామాంజనేయులు, గంగరాజు, రఘురాముడు, నరసింహ చౌదరి, నీలకంఠారెడ్డి, లక్ష్మణ్, వెంకటేష్, బాలచంద్ర, తదిరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి గోడపత్రికల ఆవిష్కరణ

అనంతపురం ఓల్డ్‌టౌన్,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

జనసేన, టిడిపి పార్టీల కలయిక రాష్ట్ర భవిష్యత్తు కోసమేనని ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని అనంతపురం అర్బన్ నియోజకవర్గం ప్రజలకు తెలియచేసే విధంగా ఏర్పాటు చేసిన గోడపత్రికలను జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెంద్యాల శ్రీలత పేర్కొన్నారు. ఆ పార్టీ మహిళా కార్యాలయంలో వీర మహిళలతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేది జనసేన, టిడిపి ఉమ్మ డి ప్రభుత్వమని జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమి కొడదతామని ఆమె పేర్కొన్నారు.

గొడపత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాప్తాడు కస్తూరిబా విద్యార్థినిలకు ఎగ్జామినేషన్ కిట్లు పంపిణీ

అనంతపురం ఓల్డ్‌టౌన్,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఎన్‌కెసి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం రాప్తాడు కస్తూరిబా విద్యాలయంలో 101 మంది విద్యార్థినిలకు ఎగ్జామినేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశ్రాంత బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అంబారపు రామాంజినేయులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌కెపి సేవా సమితి వ్యవస్థాపకులు ఎన్. కమలనాథ్, మాట్లాడుతూ కస్తూరిబా విద్యాలయాల్లో పరీక్షల సమయంలో విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామినేషన్ కిట్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 10వతరగతి వారితో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఎగ్జామినేషన్ కిట్స్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు కెజెబివి స్పెషల్ ఆఫీసర్ ముత్యాలప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

కిట్లను అంద చేస్తున్న దృశ్యం

టిడిపి నాయకుని నూతన గృహప్రవేశానికి ప్రముఖుల హాజరు

కార్యక్రమంలో పాల్గొన్న జె.సి అశ్మిత్‌రెడ్డి

గిఫ్ట్ అందచేస్తున్న బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు జయరామిరెడ్డి నూతన గృహ ప్రవేశానికి తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డితో పాటు శింగన మల నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీలు ముఖ్యఅతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జయరామిరెడ్డికి గిఫ్ట్ అం దచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కులశేఖర్‌రెడ్డి, రామచంద్ర, గోవర్ధన్‌రాజు, రంగయ్య, సాంబశివారెడ్డి, నాగేష్, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాట గంగమ్మతల్లి ఆలయం శిఖర ప్రతిష్ఠలో పాల్గొన్న బాణా

తాడిపత్రిరూరల్,
ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని పులిపొద్దు టూరు, గంగాదేవిపల్లి రోడ్డు సమీపంలో వెలసిన బాట గంగమ్మ తల్లి ఆలయంలో బుధవారం జరిగిన శిఖర కలశ, ధ్వజస్తంభం, నాగప్రతిష్ఠ, అశ్వర్థ కళ్యాణ మహోత్సవంలో తాడిపత్రి శ్రీచింతలవేంక టరమణస్వామి ఆలయ కమిటీ మా జీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ధ్వజప్రతిష్ఠ, కలశ ప్రతిష్ఠ, నాగప్ర తిష్ఠ, అశ్వర్థకళ్యాణం, పూర్ణాహుతి కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదా లు అందచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి హాజ

04ATP21_04ATP21.qxd 21-02-2024 PM 11:34 Page 1

వాలంటీర్ల సేవలు గుర్తించి ప్రభుత్వం సన్మానం - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వాలంటీర్ల సేవలను గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణం నందు వాలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని ఎంపిపి ఈరన్న అధ్యక్షతన ఎంపిడిఓ మునిస్వామి సమక్షంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామితో పాటు రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ నళిని, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,వైస్‌ఎంపిపి కృష్ణమూర్తి,జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పేలుబండ ప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థను ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకురావడంతో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రల్లో కూడా వాలంటీర్ వ్యవస్థ పట్ల ఆసక్తి చెబుతున్నట్లు పేర్కొ న్నారు.అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా సచివాలయ వ్యవస్థను తీసుకురావడంతో అనేక రాష్ట్రాల నుండి అధికారులు వచ్చి పరిశీలన చేసినట్లు ఆయన పేర్కొన్నారు .కరోనా సమయంలో వాలంటీర్లు సేవలు అమోఘం అన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్మో హన్‌రెడ్డిని గెలిపించుకోవ డానికి ప్రతి వాలంటీర్ కృషి చేయాల న్నారు. ముఖ్యంగా తనకు ఎమ్మెల్యే టికేట్ వచ్చినా, రాకపోయినా కూడా పార్టీ విజయానికి కృషి చేసానని పేర్కొ న్నారు.ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరల జగన్‌మోహ న్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు.ఎంపిడిఓ ముని స్వామి సమక్షంలో ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే పంపి ణీ చేశారు.గౌడనకుంట లింగ రాజుకు సేవ వజ్ర మరియు ఐదు మందికి సేవ రత్నా మరియు 257 మందికి సేవ మిత్ర అవార్డులు రావడంతో ఎమ్మెల్యే సమక్షంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమం నందు డైరెక్టర్లు వీరకేత రాయప్ప,గగన,సందర్ రాజ్, చిక్కన్న, సర్పంచ్‌లు జితేంద్ర,తిప్పేస్వామి, గోవిందప్ప,గిరిజమ్మ,ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, ఎంపిటిసిలు హనుమంతరాయ, నారాయణ,కెంచప్ప,కార్య దర్శిలు భాస్కర్,నరేష్ బాబు,మనోహర్ శర్మ,ఈరన్న, ఉష,డీలర్లు మంజు, శివకుమార్, నారాయణ,జెకే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రశంస పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

రాష్ట్రంలో ప్రత్నామ్నాయం కాంగ్రెస్‌దే
- మాజీమంత్రి సాకే శైలజనాథ్

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో భవిష్యత్తు అంతా కాంగ్రెస్ దేనని,తిరిగి పూర్వవైభవం రాబోతుందని మాజీ మంత్రి సాకే శైలజనాథ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మేడ అతధి గృహంలో పట్టణ కాంగ్రెస్ పార్టి అధ్యక్షడు పుట్ల గంగాద్రి అధ్యక్షతన నియోజకవర్గ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మా జీ మంత్రి మాట్లాడుతూ ఈ నెల 26న అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ జరుగనున్నదన్నారు. ఆ సభలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్. షర్మిలతో పాటు జాతీయ నాయకులు పాల్గొంటాన్నారు. రాష్ట్రంలో దేశంలో ప్రత్యామ్నాయ పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఎదుగు తుందన్నారు. వైసీపీ పాల న వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లా లన్నారు. ఆ సభకు ప్రతి నిమోజకవర్గంలో నుండి భారీగా జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. వర్కి ంగ్ అధ్యక్షులు గౌతం మాట్లాడుతూ ఇటు తెలంగాణ అటు కర్ణాటకలో కాంగ్రె స్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు గమనిస్తు న్నారన్నారు. తిరిగి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో నమ్మకం ఏర్ప డుతుం దన్నారు. ఈ సమావే శంలో ఆ పార్టీ నాయకులు కోటాసత్యం, నియోజ కవర్గ ఇన్చార్జి బాలాజి మనోహర్, పార్లమెంటు ఇంచార్జి ఖాసీంఖాన్, కేటి శ్రీధర్, ఆ పార్టి మహిళా అధ్యక్షురా లు ఖాజీ షకీరా, పటాన్ గౌస్ ఆరు మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శైలజానాథ్

నాటి పాలకులు మాటలకే పరిమితం
- నేడు చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తున్నాం
- మరోమారు వైసీపీని ఆదరించండి
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

నాటి టిడిపి పాలనకులు నగరాభివృద్ధిని పూర్తిగా విస్మరించి మాటలకే పరిమితమైతే నేడు అభివృద్ధిని చేతల్లో చేసి చూపిస్తున్నామని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని 40వ డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అనంత వెం కటరామిరెడ్డి 56 నెలల వైసీపీ పాలనలో నగరంలో జరిగిన అభివృద్ధి నగర ప్రజలకు సంక్షేమం ద్వారా చేకూరిన ఆర్తిక లబ్దిని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నగరంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైనేజీల తోపాటు మౌలిక వసతుల కల్పనకు అత్యధికప్రా ధాన్యత ఇచ్చామన్నారు. ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రోడ్లను సైతం అభివృద్ధి చేశ్తామన్నారు. కరోనా సమయంలో సైతం నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారికి అండగా నిలిచామన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికా మాత్రమే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అనంతపురం నగరంలో అభివృద్ధి తోపాటు ప్రజలకు గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలు అందాలంటే మరోమా రు వైసీపీ ని ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధి బ్రౌచర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

వాలంటీర్ల సేవలు అమోఘం
- ఎమ్మెల్యే తిప్పేస్వామి

గుడిబండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలో వాలంటీర్లకు సన్మానం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఏ తిప్పేస్వామి హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి వద్ద సంక్షే మ పథకాలను అందించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్ల వ్యవస్థ వల్ల ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని అలాగే వాలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. తదనంతరం సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను వాలంటీర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, ఎంపిడిఓ బంగారమ్మ, ఎంపిపి రాధమ్మ, జడ్పి టిసి భూతరాజు, ఈఓఆర్డి నాగరాజునాయక్, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, జెసిఎస్ కన్వీనర్ శివకుమార్, సర్పంచులు లక్ష్మినారాయణ, కవితా ఓబన్న, తిప్పేస్వామి, ఎంపిటిసిలు రామచంద్ర, సురేష్, తదితర అధికారులు, వాలంటీర్లు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్ల సన్మాన సభలో పాల్గొన్న ఎంఎల్‌ఏ తిప్పేస్వామి

వైసీపీ సంక్షేమాన్ని మైనార్టీలలోకి తీసుకెళ్తున్నాం
- సజ్జలకు వివరించిన సైపుల్లా బేగ్

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో మైనార్టీలకు చేకూరిన రాజకీయ, ఆర్థిక లబ్దిని బ్రౌచర్ల ద్వారా ప్రతి ముస్లింకు వివరిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ సల హాదారులు సజ్జల రామకృష్ణరెడ్డికి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ వివరించారు. విజయవాడలో జరిగిన వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నియాజ్ అహ్మద్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఖాజాపీరా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణతో సమావేశమై మైనార్టీలకు వైసీపీ పథకాలను వివరిస్తున్న తీరును వివరించారు. ప్రత్యేకంగా బ్రౌచర్ల ద్వారా గతంలో ఎన్నడూ లేని రీతిలో మైనార్టీలకు రాజకీయ గుర్తిం పును కల్పిస్తూ అనేక పదవులలో నియమించిన విషయాన్ని ముస్లింలకు వివరిస్తున్నామని పేర్కొన్నారు. దీంతోపాటు మైనార్టీల సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న నిధులను కూడా వివరిస్తున్నామని మైనార్టీలంతా వైసీపీ వెంటనే ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన సజ్జలతో చర్చించారు.

సజ్జలతో మాట్లాడుతున్న సైపుల్లా బేగ్

కోల్డ్‌స్టోరేజ్ రైతులకు ఎంతో ఉపయోగం
.... మాజీ మంత్రి కాలవ

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

చరణ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కోల్డ్ స్టోరేజ్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర పోలిట్‌బ్యూరో సభ్యులు, అనంత పార్లమెంటు అధ్య క్షులు కాలవ శ్రీనివాసులు పూజలు తదితర కార్యక్రమం లో పాల్గొన్నారు. బుధవారం డి.హీరే హాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామం సమీపంలో నూతనంగా నిర్మిం చిన కంపెనీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆ కంపెనీ యజమాని శ్రీమ న్నారాయణ ఆహ్వానం మేరకు ఆయన తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, ఆ పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ యాజ మాన్యం కాలవను హిందూ సాంప్రదాయం ప్రకారం ఆహ్వానించి పూల బోకేలు అందించి సన్మానించారు. పూజల అనంతరం బయోటెక్ కంపెనీ నూతన భవనమును ప్రారంబించి ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మించిన రైతులకు ఉపయో గపడేలా చేయడం ఆనంద దాయకమని కాలవ యాజమాన్యాన్ని అభినందించారు. డి.హీరేహాళ్ మండ లంతో పాటు రాయదుర్గం నియోజక వర్గంలోని ఇతర మండలాల రైతులు పండించిన పంటను మద్దతు ధర లభించే వరకు ఈ కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపర చుకోవచ్చని కాలవ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కాలవ

ఫోటో గ్రాఫర్ బెస్త కృష్ణకు మద్దతుగా నిలుద్దాం
- 24న జరిగే నిరసన దీక్షను జయప్రదం చేద్దాం
- బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి.రమణ

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఇటీవల వైసీపీ సభలో దాడికి గురైన ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ బెస్త కృష్ణకు మద్దతుగా నిలుద్దామని, బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి. రమణ పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బెస్త సేవా సంఘం నేతలతో కలిసివిలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యంలో హింసకు తావు లేదన్నారు. ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఫోటో గ్రాఫర్ కృష్ణకు సంఘీభావంగా ఈ నెల 24న కలెక్టరేట్‌కార్యాలయం ఎదుట నిరసన దీక్ష నిర్వహించడం జరుగుతు ందన్నా రు. ఈ దీక్షకు అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్, గౌరవాధ్యక్షులు చంద్రబాబు, ఉపాధ్యక్షులు బాలన్న, గంగప్ప, శ్రీనివాసులు, చేపల హరి, నాయకులు నాగరాజు, శ్రీ నివాసులు, నర్సప్ప, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి.రమణ

కారుణ్య నియామకాలు అందరికీ వర్తించాలి
- ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఆర్టిసిలో పని చేస్తూ చనిపోయిన ఉద్యోగస్తుల పిల్లలకు 2016 నుంచే కాకుండా అంతకు ముందు చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు కూడా ఉద్యోగాల ఇవ్వాలని ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ సూచించారు. విజయవాడలో జరిగిన ఆర్టిసి బోర్డు సమావేశంలో రీజనల్ చైర్మన్‌మాల్యవంతం మంజుళ పాల్గొని అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. నూతన బస్సులను జిల్లాకు అత్యధికంగా కేటాయించాలని కొత్త రూట్లలో బస్సు సౌకర్యాలను పెంపొందించాలని సూచించారు. అదే విధంగా పల్లె వెలుగు బస్సులు జిల్లాలోనే అవసరమైన అన్ని రూట్లలో నడపాలని స్కూల్ బస్సుల సంఖ్యను పెంచాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను కోరారు. అవసరమైతే ఆయా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

చైర్మన్ మాల్యవంతం మంజుళ

కలెక్టర్‌ను కలిసిన డిఎస్పీ వీరరాఘవరెడ్డి

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిఎస్పీ

అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ని బుధవారం అనంతపురం టౌన్ డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి మరార్యద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

.పేదల ఆత్మగౌరవాన్నినిలబట్టెని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం
- రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిని, నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజినేయులు

శింగనమల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం ఎవరూ ఎదురు చూడకుండా ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజ కవర్గ సమన్వయ కర్త ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం నియోజ కవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం కల్లూరు వద్ద ఉన్న వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీలో ముఖ్య అతిథిగా రాష్ట్రప్రభుత్వ విద్యా సలహా దారులు ఆలూరు సాంబశివారెడ్డి నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరా ంజినేయులు అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ శంకర్‌నారాయణ, జడ్పిచై ర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు ఫైలా నరసిం హయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2014లో చంద్రబా బునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, నాడు టీడీపీలో జరిగిన మేలును నేడు వైకాపాలో జరిగిన మేలును మహిళలు బేరీజు వేసుకో వాలన్నారు. పేదలకు, పెత్తందార్లకు జరుగుతున్న ఈ యుద్ధ ంలో ప్రజల పక్షాన నిలిచిన వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్య మంత్రిని చేసుకుందా మ న్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సామాన్య కార్యకర్త ఎం.వీరాం జినేయులను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి సమన్వయ కర్తగా నియమించారని, మీ ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మహిళ లకు బాసటగా నిలిచిన జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకంటామని తెలిపారు.

వైఎస్ఆర్ ఆసారా చెక్కులను పంపిణీచేస్తున్న దృశ్యం

వాలెంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

వాలెంటీర్లతోనే సక్రమంగా సంక్షేమ పథకాలు అమలు : రాష్ట్రంలో వాలెంటీర్ల వల్లే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు సక్రమంగా అందుతున్నాయని రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు పేర్కొన్నారు. గార్ల దిన్నె మండలంలో వైఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వాలెంటీర్లు వన్నూరప్ప, రామాంజినేయులు, మధుబాబు, అనురాధ, రిజ్వానా బేగం, శివలను సేవా రత్న, మిగతా 324 మందికి సేవా మ ఇత్ర పురస్కారాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కరోనా కష్ట కాలంలో వాలెంటీర్లు ప్రాణాలను లెక్క చేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకానలు ప్రతి ఇంటికి అందించిన విషయాన్ని గుర్తు చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలెంటీర్లను నియమించి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తున్న ముఖ్య మంత్రిని మరోసారి గెలిపించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల అధికారులు, వైకాపా నాయకులు ఆ పార్టీ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ
- మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి
- 37వ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకువస్తామని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. బుధవారం 37వ డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి, టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ గత టిడిపి చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను అందించారు. భారీ ఎత్తున పాల్గొ న్న టిడిపి శ్రేణులు నాయకుల మధ్య ప్రచారం సాగింది. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఎ న్నికలు ఇక 45 రోజులలో రానున్నాయని ప్రభుత్వం అధికారంలోకి రాగానే నగరంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్ బాషా, తలా రి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, డిష్ నాగరాజు, సరి పూటి రమణ, నటేష్ చౌదరి, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, జెయం బాషా, పరమేష్, వన్నూరప్ప, నారా యణ స్వామి యాదవ్, రాజా రావు, సుధాకర్ యాదవ్, మారుతి కుమా ర్‌గౌడ్, సైఫుద్దీన్, పూల బాషా, పరందామయ్య, షణ్ముఖ, పోతుల లక్ష్మినర సింహులు, మార్కెట్ మహేష్, ముక్తియార్, గోపాల్‌గౌడ్, బోయపాటి బాలప్ప, మల్లికార్జున, నౌజియా రఫి, కడియాల కొండన్న, తెలుగు మహిళలు స్వప్న, విజయ శ్రీరెడ్డి, బుల్లె శివబాల, సంఘ తేజస్విని, కృష్ణవేణి, సరళ, జానకీ, మహేశ్వరి, సుజాత, వసుంధర, వరలక్ష్మి, వెంకట లక్ష్మి, హసీనా, షరీనా, మేడమణమ్మ, కందుకూరు రాధ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

ఎన్నికల విధి విధానాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- త్వరలో జరగనున్న ఎన్నికలలో పోలీసులు చేయాల్సిన విధులపై ప్రత్యేక శిక్షణ
- కానిస్టేబుళ్ల నుంచి సిఐల అవగాహన కార్యక్రమంలో ఎస్పీ

అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికల విధి విధానాల పట్ల కానిస్టేబుళ్ల నుంచి సిఐల వరకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ కెకెఎన్ అన్బురాజన్ సూచించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోలీసులు పాటిం చాల్సిన విధి విధానాలు, చేపట్టాల్సిన విధులపై బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కానిస్టేబుళ్ల నుంచి సిఐల వరకు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్‌పి పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు గల పోలీసుల పాత్ర-విధులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల్లో అక్రమాలకు అడ్డుకట్ట, శాంతి భద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ ఈ శిక్షణలో భాగంగా ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై క్షుణ్ణంగా అవగాహన చేశారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ ఆర్. విజయ భాస్కర్‌రెడ్డి, పలువురు సిఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ

జనసందోహంగా జనసేన జయభేరి
- పూల వర్షం, డప్పు వాయిద్యాలు, బాణసంచాతో టిసి వరుణ్‌కు అపూర్వ స్వాగతం
- జనసేన, టిడిపిని ఆదరించాలని టిసి వరుణ్ విజ్ఞప్తి

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనసేన జయభేరి జనసందోహంగా మారింది. బుధవారం రుద్రంపేటకు చెందిన జనసేన నగర సహాయ కార్యదర్శులు ఆకుల అశోక్, హరి నేతృత్వంలో నిర్వహించిన జయభేరి కార్యక్రమానికి టిసి వరుణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక రామ్‌నగర్ కార్యాలయం నుండి భారీ బైకుర్యాలీగా రుద్రంపేట పంచాయతీ వికలాంగుల కొట్టాలకు చేరుకున్నారు. స్థానిక నాయకులు పూలవర్ష ం కురిపిస్తూ డప్పు వాయిద్యాలు, బాణసంచాతో టిసి వరుణ్‌కు స్వాగతం పలికారు. మహిళలు హారతులు పడుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా జనసేన జయభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జనసేన టిడిపి పార్టీలను ఆదరించి ప్రజా ప్రభుత్వ స్థాపనకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వ రయ్య, రుద్రంపేట పంచాయతీ తెలుగుదేశం నాయకులు, ఉపాధ్యక్షులు వరుణ ్‌చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ, సంజీవరాయుడు, కిరణ్ కుమార్, సిద్ధు, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, సదానందం, నగర ప్రధా న కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, వెంకటరమణ, వీర మహిళలు సరిత, అంజలి, వర్షిత, అరుణ, రమాదేవి, వరలక్ష్మి, జిల్లా చిరం జీవి ఫ్యాన్స్ మాజీ అధ్యక్షులు షామీర్, సురేష్, నాయకులు మధుసూదన్, నజీర్, డాలర్ మ ధు, చిరు, చంద